ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 05.04.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** దేశంలో వివిధ ప్రాంతాల్లో లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, BJP సీనియర్ నేత పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఈరోజు రాజస్తాన్ లోని చురు ర్యాలీలో పాల్గొన్నారు.

**2.** ఓటర్ల సంఖ్య పెంచేందుకు ఓటర్ దృక్పథంలో మార్పు తీసుకురావడానికి బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్, రాజీవ్ కుమార్ అధికారులను ఆదేశించారు.

**3.** కుట్రపూరితంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ని జైల్లో పెట్టారని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది.

**4.** హైదరాబాద్ దూరదర్శన్ తొలి న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితర ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

**REV. PM RAJASTHAN CAMPAIGNING**

దేశంలో వివిధ ప్రాంతాల్లో లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంటోంది. ప్రధానమంత్రి నరేంద్రమోది పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఈరోజు రాజస్తాన్ లోని చురు ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ప్రధానమంత్రి బహిరంగ సభ సందర్భంగా విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘువాల్, మాజీ ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ తదితరులు పాల్గొంటారు. ప్రధానమంత్రి రేపు పుష్కర్ సందర్శిస్తారు. నగౌ, అజ్మీర్ లోక్ సభ స్థానాలలో పోటీ చేసే బిజెపి అభ్యర్థుల గెలుపుకోసం ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఎన్.ఎస్.డి.

**AMIT SHAH-KERALA VISIT**

బిజెపి సీనియర్ నేత, కేంద్ర మంత్రి అమిత్ షా రేపు తిరువనంతపురం సందర్శించి, ఎన్.డి.ఏ అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఆయన నెయ్యి టింకరలో జరిగే రోడ్ షోలో పాల్గొని, ప్రసంగిస్తారు.

ఎన్.ఎస్.డి.

**BJP CONG MANIFESTO**

కాంగ్రెస్ పార్టీ లోక్ సభ ఎన్నికల మ్యానిఫెస్టో అబద్దాల పుట్టని బిజెపి విమర్శించింది. కొత్త ఢిల్లీలో ఈరోజు బిజెపి ప్రతినిధి సుధాంషు త్రివేది విలేకర్లతో మాట్లాడుతూ..ఓటర్లలో అయోమయం సృష్టించడానికి ఈ మేనిఫెస్టోను తయారు చేశారని విమర్శించారు. గత శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి లేదని ఆయన ఆరోపించారు.

ఎన్.ఎస్.డి.

NEW ECI- MEETING :

ఓటర్ల సంఖ్య పెంచేందుకు ఓటర్ దృక్పథంలో మార్పు తీసుకువచ్చేందుకు బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఎంపిక చేసిన జిల్లాల మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలకు వేరువేరు వ్యూహాలను రూపొందించాలని లక్షిత ఓటర్ల ప్రకారం ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు జిల్లా ఎన్నికల అధికారులతో కొత్త ఢిల్లీలో ఈరోజు సమావేశం జరిపిన సందర్భంగా ఎన్నికల ప్రధాన కమిషనర్ ఈ విషయం తెలిపారు. ఎంపిక చేసిన జిల్లాల మున్సిపల్ కమిషనర్లు జిల్లాల అధికారులు ఈ సదస్సుకు హాజరయ్యారు. 2024 లోక్సభ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య, పోలింగ్ శాతం పెంచే లక్ష్యంతో 'Low ఓటర్ టర్న్ అవుట్' అనే అంశం పైన ఈ సదస్సు నిర్వహించారు. ఎన్నికల్లో పాల్గొనే ఓటర్లు సగర్వంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణ సృష్టించాలని ఆయన అధికారులను ఆదేశించారు. 215 గ్రామీణ, యాభై ఒక్క పట్టణ పార్లమెంటరీ నియోజకవర్గం వర్గాల్లో ఓటింగ్ శాతం తక్కువ ఉన్నట్లు గుర్తించి అక్కడ ఓటర్లను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నట్టు ఎన్నికల కమిషనర్ చెప్పారు. ఇందుకు త్రిముఖ్య వ్యూహం అనుసరించాలని కూడా ఆయన సూచించారు. తెలంగాణతో సహా ఏడు రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్లు ఈ సదస్సుకు హాజరయ్యారు.

**AAP- BJP LIQUOR SCAM**

కుట్రపూరితంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ని జైల్లో పెట్టారని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. కొత్త ఢిల్లీలో ఈరోజు ఆప్ నేత సంజయ్ సింగ్ విలేఖర్లతో మాట్లాడుతూ...

తప్పుడు వాగ్మూలం ఇవ్వాలని ఎంపీ మాగుంటరెడ్డిపై ఒత్తిడి తెచ్చారని, అయితే మాగుంటరెడ్డి తిరస్కరించడంతో ఆయన కుమారుడు రాఘవ రెడ్డిని అరెస్టు చేయడంతో ఆయన కేజ్రీవాల్ కు వ్యతిరేకంగా వాగ్మూలం ఇచ్చారని వివరించారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు వ్యతిరేకంగా జరిగిన అతి పెద్ద కుట్రలో ఇది భాగమని అన్నారు. ఇలా ఉండగా, భారతీయ జనతా పార్టీ ఈ ఆరోపణలను ఖండించింది. మద్యం కుంభకోణంలో ఆప్ నేతలు వరుసగా తప్పుడు ప్రకటనలు ఇస్తున్నారని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సత్యదేవ ఆరోపించారు. సంజయ్ సింగ్ కు బెయిల్ లభించిందంటే కేసు ముగిసినట్టు కాదని కూడా సత్యదేవ హెచ్చరించారు.

ఎన్.ఎస్.డి.

**DELHI COURT-KAVITHA**

ఢిల్లీ ఎక్సైజ్ మద్య విధానం కేసుకు సంబంధించిన అక్రమ ద్రవ్య తరలింపు కేసులో తీహార్ జైల్లో వున్న బి.ఆర్.ఎస్ నేత కవిత వాగ్మూలం రికార్డు చేయడానికి సి.బి.ఐ అనుమతి పొందింది. కవితను ప్రశ్నించడానికి సి.బి.ఐకు న్యాయస్థానం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి గత నెల 15వ తేదీన ఎన్ఫోర్ మెంట్ డైరెక్టరేట్ కవితను అరెస్టు చేయగా, ఆమెకు న్యాయస్థానం జ్యుడిషియల్ కస్టడీ విధించింది. దీంతో కవితను తీహార్ జైలుకు తరలించారు.

ఎన్.ఎస్.డి.

**CHHATISGARH-FIRE**

ఛత్తీస్ ఘడ్ రాజధాని రాయ్ పూర్ – రామ్ నగర్ ప్రాంతంలో విద్యుత్ శాఖ ప్రాంగణంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఎకరంన్నర స్థలంలో మంటలు వ్యాపించాయి. పది అగ్నిమాపక శకటాలు మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నాయి. ఈ అగ్ని ప్రమాదానికి ట్రాన్స్ ఫార్మర్ లో షార్ట్ సర్క్యూట్ కారణమని తెలుస్తోంది. ట్రాన్స్ ఫార్మర్ వద్ద పేలుళ్లు ఎడతెరిపి లేకుండా

జరగడంతో మంటలు విపరీతంగా వ్యాపించి దట్టంగా పొగ అలుముకుంది. ముఖ్యమంత్రి పి.దయానంద్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ద్వివేది, జిల్లా ఎస్.పి తదితర సీనియర్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

ఎన్.ఎస్.డి.

**MALDIVES ELECTION**

మాల్ దీవుల్లో 2024 పార్లమెంట్ ఎన్నికల క్రమంలో ట్రాన్స్ ప్రెన్సీ మాల్ దీవ్స్ అనే అవినీతి వ్యతిరేక సంస్థ ఒకటి ప్రస్తుత మౌజు ప్రభుత్వంపై విపరీతమైన ఆరోపణలు చేసింది. ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేసినట్లు హెచ్చరించింది. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఈ సంస్థ ఒక ప్రకటన చేస్తూ... ఎన్నికల ప్రక్రియను తారుమారు చేసేందుకు ప్రభుత్వం గట్టిగా పని చేస్తోందని, ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రకటించడం ఆందోళన కలిగించే విషయమని, ఇందువల్ల రాజకీయ దుర్వినియోగం, దుష్ చర్యలు జరగవచ్చని అనుమానం కలుగుతోందని చెప్పింది. ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేయకుండా ప్రస్తుత ప్రభుత్వాన్ని అడ్డుకునేందుకు తక్షణమే చర్య తీసుకోవాలని ఆ సంస్థ పిలుపునిచ్చింది.

ఎన్.ఎస్.డి

**INDIA-BANGLADESH**

భారత్ – బంగ్లాదేశ్ ల మధ్య మహాదిపూర్ – సోన మజిద్ భూతల రేవు ద్వారా జరిగే వాణిజ్యం రంజాన్, పహేలా బైసాక్ పండుగల సందర్భంగా ఈ నెల 8వ తేదీ నుంచి వారం రోజుల పాటు జరగదు. అయితే ప్రయాణకుల రాకపోకలు మాత్రం కొనసాగుతాయి. ఈ విషయాన్ని సోన మజిద్ భూతల రేవు క్యారి ఫార్వర్డ్ ఏజెంట్ల సంఘం ఖరారు చేసిందని

బంగ్లాదేశ్ వార్తా సంస్థ ఒకటి తెలియజేసింది. ఈ నెల 15 నుంచి ఈ రేవు తిరిగి కార్యకలాపాలు సాగిస్తుంది.

ఎన్.ఎస్.డి.

**DIED:**

హైదరాబాద్ దూరదర్శన్ తొలి న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ మృతి పట్ల - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, తెలంగాణా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తదితర ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో - ఆరేళ్ల పాటు సాగిన "ప్రజలతో ముఖ్యమంత్రి" కార్యక్రమంలో శాంతి స్వరూప్ తో కలిసి పాల్గొన్న రోజులను - చంద్రబాబు నాయుడు – ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ లో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శాంతి స్వరూప ఈ ఉదయం మరణించారు, ఆయన వయసు 75 సంవత్సరాలు. తెలుగు టీవీ చరిత్రలో తొలిసారి 1983 నవంబర్, 14వ తేదీ బాలల దినోత్సవం రోజున దూరదర్శన్ చానల్ లో శాంతి స్వరూప్ వార్తల ప్రత్యక్ష ప్రసారం జరిగింది. 2011 లో పదవీ విరమణ చేసే వరకూ ఆయన వార్తలు చదివారు. తెలుగు ప్రసార రంగంలో తనదైన స్థానాన్ని సృష్టించుకున్న తొలి తరం టీవీ న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కు వివిధ సంస్థల నుంచి జీవన సాఫల్య పురస్కారాలు లభించాయి. కాగా ఈ మధ్యాహ్నం హైదరాబాద్ గౌలిగూడ స్మశాన వాటికలో ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు జరిగాయి.

**ELEPHANT:**

తెలంగాణాలోని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికలపేట మండలం కమ్మర్ గావ్ గ్రామం వద్ద అటవీ ప్రాంతంలో 24 గంటల వ్యవధిలో ఇద్దరు రైతులను హతమార్చిన ఏనుగు మరోసారి పల్లె ప్రకృతి వనం వద్ద కనిపించిందని స్థానికులు తెలియజేశారు. రాత్రిపూట కనీసం

20 కిలోమీటర్లు ప్రయాణించి వివిధ గ్రామాల ద్వారా ప్రయాణించి ఈ ఏనుగు కమ్మర్ గావ్ చేరుకుందని భావిస్తున్నారు. ఇద్దరు అటవీ అధికారులు ఈ ఏనుగు వెంట ఉండి దాని కదలికలను గమనిస్తున్నారు. ఈ ఏనుగు ప్రాణహిత నదిని దాటి నంది గ్రామం వద్ద మహారాష్ట్రకు తిరిగి వెడుతోందని అంచనా వేస్తున్నారు. ఆరుగురు నిపుణుల బృందం మహారాష్ట్ర నుంచి వచ్చి ఏనుగును అడవిలోకి తిరిగి తీసుకువెళ్ళేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

పిటిసి మంచిర్యాల

## RUPEE CLOSE

విదేశీ మారకం మార్కెట్ లో అమెరికా డాలర్ తో పోలిస్తే రూపాయి విలువ ఈరోజు 83 రూపాయల 29 పైసల వద్ద ముగిసింది. అమెరికా డాలర్ ఈనాటి ద్రవ్య మారకం మార్కెట్ లో 104.24 పైసల వద్ద కొనసాగుతోంది. కాగా ఆసియా మార్కెట్ లో అన్ని షేర్ల ధరలు పడిపోయాయి. అమెరికా కేంద్ర బ్యాంకు వడ్డీ కోతలు ఇవ్వలేకపోవచ్చని ఆ దేశ సమాఖ్య ప్రభుత్వ అధికారులు తెలపడంతో, ఈ పరిణామం సంభవించింది.

**REV. PM RAJASTHAN CAMPAIGNING**

Campaigning for the Lok Sabha Elections is gaining momentum in various parts of the country.

Senior BJP leader and Prime Minister Narendra Modi will address an election rally in Churu today in support of party candidate Devendra Jhajhadia. In view of the Prime Minister's meeting, extensive security arrangements have been made by the administration. Chief Minister Bhajan Lal Sharma, Union Minister Arjun Ram Meghwal and former Leader of Opposition Rajendra Rathod will also be present in the meeting.

The Prime Minister will also visit Pushkar tomorrow, where he will address an election rally in support of the party candidate from Nagaur and Ajmer Lok Sabha constituencies. BJP State General Secretary Jitendra Gothwal said that the party has named PM Modi's election meeting as 'Vijay Sankalp Sabha'.

**AMIT SHAH-KERALA VISIT**

Senior BJP Leader and Union Minister, Amit Shah will visit Thiruvananthapuram,

Kerala tomorrow to participate in the election campaign of NDA candidate Rajeev Chandrasekhar. Amit Shah will participate in the road show at Neyyattinkara along with Rajeev Chandrasekhar. <><>

**DELHI COURT-KAVITHA**

A Delhi Court today allowed the Central Bureau of Investigation, CBI to interrogate and record the statement of jailed BRS leader K Kavitha in Tihar Jail in money laundering case related to the alleged Delhi excise policy scam. The order was passed on the plea filed by the CBI seeking the court's permission to interrogate Kavitha. She was arrested by Enforcement Directorate on the 15th of March in connection with the excise policy case and is presently lodged in Tihar jail.

**CHHATISGARH-FIRE**

A massive fire broke out today within the subdivision premises of the electricity department in the Ramnagar area of Raipur, the state capital of Chhattisgarh. The blaze has rapidly spread across approximately one and a half acres of land. Over ten fire brigade vehicles are currently engaged in combating the fire.

Reports said the fire originated from a short circuit within a transformer. Continuous blasts can be heard emanating from the site, indicating the severity of the situation. The premises house a substantial number of transformers, exacerbating the challenge for firefighters.

As smoke billows into the city's skyline, an atmosphere of chaos grips the surrounding area. Senior officials, including Secretary to the Chief Minister P. Dayanand, Collector Dr. Gaurav Dwivedi, and the Superintendent of Police, have arrived at the scene to assess the situation.

Despite ongoing efforts, the fire remains uncontained. Authorities are currently coordinating evacuation procedures to ensure the safety of those living near the incident site.<><>

**BJP CONG MANIFESTO**

BJP today described the Congress manifesto for the Lok Sabha polls as a bundle of lies. Briefing media in New Delhi, party spokesperson Sudhanshu Trivedi alleged that the manifesto has been prepared to create confusion among voters. He also alleged that Congress did not fulfil any of its promises made in its earlier poll manifestos for assembly and Lok Sabha elections. He pointed out that the Congress has used a picture of the Buffalo River of New York state in its manifesto document on the water management page. The BJP spokesperson took a dig at naming the manifesto document as Nyay Patra alleging that Congress has done injustice to the nation so far.

**INDIA-BANGLADESH**

Trade between India and Bangladesh through Mahadipur-Sonamasjid land port will remain suspended for a week from April 8 on the occasion of the Eid-ul -Fitr and Pahela Baishakh. Pahela Baishakh is the first day of the Bengali calendar which is also the official calendar of Bangladesh.

However, movement of travellers through the land port will remain as usual.

According to United News of Bangladesh, President of Sona masjid Land Port C&F Agents Association has confirmed the news. The president said, the trade through the land port will resume from April 15 and India's Mahadipur Land Port Exporters Association was informed about the matter. He also said that passenger movement through check posts will remain normal despite suspension of trade.

**AAP- BJP LIQUOR SCAM**

Aam Aadmi Party today alleged Chief Minister Arvind Kejriwal has been put behind bars under the conspiracy. Briefing media in New Delhi, AAP leader Sanjay Singh alleged that MP Magunta Reddy was pressurised to give a false statement against Mr. Kejriwal and when he refused, his son Raghav Reddy was arrested. He added that after continuous questioning, Raghav Reddy changed his statement against Mr. Kejriwal and became a part of a larger conspiracy to frame AAP leaders.

Meanwhile, BJP has hit back on AAP. Delhi BJP Chief Virednra Sachdeva accused the AAP leaders of continuously making misleading statements on the alleged liquor scam. He said Mr Singh getting bail in the case, does not mean that the case is closed. Mr. Sachdeva also questioned that if the liquor policy was good then why it was changed by the Delhi government.

**MALDIVES ELECTION**

In the run up to the 2024 Parliamentary Election in Maldives, Transparency Maldives, an anti-corruption organisation has sounded alarms on the misuse of state resources by incumbent Muizzu administration. In a social media post on X, the organisation said that the government's moves potentially compromise the fairness of the electoral process. The organization highlights a worrying trend of announcing development projects during campaign visits, raising suspicions of political manipulation.

Notably, the surge in political appointees and the utilization of state-owned enterprises for political gains signal a deepening patronage system, fostering an uneven electoral playing field.

Transparency Maldives called for immediate action, urging the incumbent administration to cease the abuse of state resources for electoral advantage.<><>

**RUPEE CLOSE**

In the forex market, the rupee closed at 83 rupees and 29 paise against the US dollar today.

The dollar index, which indicates the US dollar's strength against a basket of six other leading currencies was up at 104.24 in intra-day trade.

**MALDIVES ELECTION**

In the run up to the 2024 Parliamentary Election in Maldives, Transparency Maldives, an anti-corruption organisation has sounded alarms on the misuse of state resources by incumbent Muizzu administration. In a social media post on X, the organisation said that the government's moves potentially compromise the fairness of

the electoral process. The organization highlights a worrying trend of announcing development projects during campaign visits, raising suspicions of political manipulation.

Notably, the surge in political appointees and the utilization of state-owned enterprises for political gains signal a deepening patronage system, fostering an uneven electoral playing field.

Transparency Maldives called for immediate action, urging the incumbent administration to cease the abuse of state resources for electoral advantage.<><>